సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఆదివారం 17 మార్చి 2024 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# విజయం.. నీదా.. నాదా..

**నెల్లూరు, ప్రతినిధి (మేజర్ న్యూస్ ) మూరంరెడ్డి. సుబ్బారెడ్డి :** ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ప్రధాన ప్రతి పక్ష పార్టీలు ఎన్నికల్లో విజయం నీదా.... నాదా..... సై అంటూ నినాదలు చేస్తూ ప్రజల పంచలకు వెళుతున్నారు. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో నీ ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలలో పార్టీల ప్రచారం జోరుగా నడుస్తుంది. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో నీ ఏడు నియోజకవర్గాలలో అభ్యర్థుల ప్రకటన దాదాపుగా పూర్తి అయింది. ధీంతో ఎన్నికల ప్రచారం ఊపు అందుకుంది.నెల్లూరు పార్లమెంట్ పరిధిలో నీ కోవూరు, సర్వేపల్లి, అసెంబ్లీ నియోజకవర్గాల్లో మాత్రం కొంత అసంతృప్తి, అయోమయం కొనసాగుతుంది. నెల్లూరు పార్లమెంట్ పరిధిలో ప్రధాన పక్షాలు అయినా తెలుగుదేశం, వై ఎస్ ఆర్ సి పి ల పరిస్థితి పై ప్రత్యేక కథనమిది.






















**నెల్లూరు సిటీలో...** నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా పొంగూరు నారాయణ, వైస్సార్సీపీ అభ్యర్థిగా ఎం. డి. ఖలీల్ అహ్మద్ లు పోటీలో ఉన్నారు. వైస్సార్సీపీ నెల్లూరు శాసన సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ కు సీటు ఇవ్వవద్దు అని నాటి వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఖరాకండి గా చెప్పడం తో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనిల్ కుమార్ యాదవ్ ను నరసరావుపేట పార్లమెంట్ కు పంపుతూ ఆయన అనుచరుడు అయినా ఎం. డి. ఖలీల్ అహ్మద్ ను నెల్లూరు సిటీ అసెంబ్లీ కి ఎంపిక చేశారు. తనకు మాట కూడా చెప్పకుండా ఖలీల్ పేరును ప్రకటించడం తో అగౌరవముగా భావించి న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వైస్సార్సీపీ పార్టీ కి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీ లో చేరారు. ధీంతో షాక్ కు గురైన వైస్సార్సీపీ తన సోషల్ మీడియా లో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మైనారిటీ ద్రోహి అంటూ ప్రచారం ప్రారంభించారు. దీన్ని తెలుగుదేశం వర్గం తిప్పి కొట్టింది. నెల్లూరు సిటీ లో చదువు కొన్న వారి శాతం ఎక్కువ ఉండటం తో తెలుగుదేశం పార్టీ తో పాటు జనసేన, భారతీయ జనతా పార్టీ ల మద్దతుతో పొంగూరు నారాయణ తన విజయం నల్లేరు మీద నడకని భావిస్తున్నారు. నెల్లూరు సిటీ లో వేలాది మంది మైనారిటీ ఓట్లతో జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు తనకు విజయం వైపు నడిపిస్తాయి అని ఖలీల్ ధీమాగా ఉన్నారు.

**నెల్లూరు రూరల్...** నెల్లూరు రూరల్ అసెంబ్లీ స్థానంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, వైస్సార్సీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి లు పోటీలో ఉన్నారు. నెల్లూరు రూరల్ లో వైస్సార్సీపీ నుంచి గెలిచిన శ్రీధర్ రెడ్డి ఎమ్ ఎల్ సి ఎన్నికల్లో వెన్నుపోటు పొడుచారు అని వైస్సార్సీపీ ఆయన్ను సస్పెండ్ చేసింది. కానీ తనపై ప్రభుత్వం నిఘా పెట్టి అభివృద్ధి పనులకు నిధులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టిందని కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు. అప్పటి నుంచి నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో తను, తన కుటుంబ సభ్యులు కలిసి ఓట్లు అడుగుతున్నారు. వైస్సార్సీపీ అభ్యర్థి గా ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తూ తనకే ఓట్లు వేయాలని అడుగుతున్నారు. వైస్సార్సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే

మిగతా 2లో

# ఎన్నికల.. నగారా మోగింది

**- ఏప్రిల్ 18న నోటిఫికేషన్ - మే 13న ఎన్నికలు - జూన్ 4 న ఫలితాలు**



**నెల్లూరు, మేజర్ న్యూస్ :** ఎన్నికల నగారా మోగింది. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల సంఘం శనివారం షెడ్యూల్ ప్రకటించింది. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఎన్నికల వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల తో పాటు లోక్ సభ ఎన్నికల కూడా ఒకేసారి నిర్వహించినట్లు తెలిపారు. ఏప్రిల్ 18 తేదీన నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆరోజు నుండి 25వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఏప్రిల్ 26వ తేదీన నామినేషన్లను పరిశీలిస్తారు. ఏప్రిల్ 29 లోపల నామినేషన్లు ఉపసంహరణ గడువు ఉంటుంది. మే 13వ తేదీన పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తారు. జూన్ 4వ తేదీన ఫలితాలను వెల్లడిస్తారు.

# జిల్లాలో పటిష్టంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్**



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమలులోకి వచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ ప్రకటించిన నేపథ్యంలో శనివారం సాయంత్రం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా ఎన్నికల అధికారి హరి నారాయణన్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎన్నికల కోడ్ తక్షణమే అమల్లోకి వచ్చిందని, ఈ మేరకు జిల్లాలో పటిష్టంగా ఎన్నికల ప్రవర్తన నియమాలని అమలు చేసేందుకు జిల్లా యంత్రాంగం సమయాత్తమైనట్లు ఆయన స్పష్టం చేశారు. భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ మేరకు దేశవ్యాప్తంగా ఏడు విడతల్లో పోలింగ్ ప్రక్రియ జరగనుండగా, మన రాష్ట్రంలో నాలుగో విడతలో పోలింగ్ ప్రక్రియ జరుగుతుందన్నారు. ఏప్రిల్ 18 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని, ఏప్రిల్ 25 నామినేషన్ ప్రక్రియ ముగుస్తుందని చెప్పారు. ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటీని, నామినేషన్ల విత్ డ్రాకు ఏప్రిల్ 29 చివరి తేదీగా చెప్పారు. మే 13వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ జరుగుతుందని, జూన్ 4న కౌంటింగ్ ప్రక్రియ ముగుస్తుందన్నారు. జూన్ 6 తో ఎన్నికల ప్రక్రియ పూర్తవుతుందని కలెక్టర్ వెల్లడించారు. ఏప్రిల్ 18న ఫామ్-1 విడుదల చేస్తూ ఏ ఏ ప్రాంతాల్లో నామినేషన్లు స్వీకరిస్తామో తెలియజేస్తామన్నారు. నెల్లూరు పార్లమెంటుకు సంబంధించి జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా ఉంటారని, కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గానికి

మిగతా 2లో

# విజయం.. నీదా.. నాదా.. సై

అభివృద్ధి పరుగులు తీస్తుంది అనే నినాదంతో శ్రీధర్ రెడ్డి ప్రజలను కలుస్తున్నారు. తాను ఇప్పటివరకు పాత అల్లూరు శాసన సభ్యులు స్థానం నుంచి, సర్వేపల్లి నుంచి, నెల్లూరు పార్లమెంట్ స్థానం నుంచి సాధించాను అని తనకు నియోజకవర్గంతో సంభందం లేదని నెల్లూరు రూరల్‌నుంచి తన విజయం ఖాయం అని ఆదాల ప్రభాకర్ రెడ్డి భావిస్తున్నారు.

**కోవూరు నియోజకవర్గంలో....** కోవూరు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వేమిరెడ్డి. ప్రశాంతిరెడ్డి, వైస్సార్సీపీ అభ్యర్థిగా నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిలు పోటీలో ఉన్నారు. వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి భర్త వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ లో చేరడం తో ఆయన వెంట కోవూరు నియోజకవర్గం లోని పలువురు తెలుగుదేశం పార్టీ లో చేరారు. నియోజకవర్గం లోని అతి పెద్ద సంఖ్యలో ఓటర్లు ఉన్న బుచ్చి రెడ్డి పాలెం మండలం నుంచి సూరా. శ్రీనివాసులు రెడ్డి, ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి, పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు తో పాటు పదుల సంఖ్యలో నేతలు తెలుగుదేశం పార్టీ తీర్థము పుచ్చుకున్నారు. ధీంతో పట్టుబట్టినా తన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి కోవూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్ సంపాదించుకున్నారు. నియోజకవర్గం లో తన పలుకుబడి తన సతీమణి నీ గెలిపించడం తో పాటు, పార్లమెంట్ స్థానం లో కూడా తనకు భారీ మెజారిటీ తీసుకొస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. వైస్సార్సీపీ అభ్యర్థి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి మాత్రం తన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వాలంటీర్ లు తనను విజయం బాటలో తీసుకొని వెళ్ళతాయని భావిస్తున్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పొలంరెడ్డి దినేష్ రెడ్డి కి సీటు ఇవ్వకపోవడం తో ఆ వర్గం ఆగ్రహం తో ఉందని, ఆయన స్వతంత్ర అభ్యర్థి గా రంగం లోకి దిగితే దేశం పార్టీ ఓట్లు చీలి తను భారీ మెజారిటీ తో విజయం సాధిస్తాననే ఆనందం లో ఉన్నారు.

**ఆత్మకూరు నియోజకవర్గంలో....** ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గం కి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా ఆనం రామనారాయణ రెడ్డి, వైస్సార్సీపీ పార్టీ అభ్యర్థి గా మేకపాటి విక్రమ్ రెడ్డి లు పోటీ లో ఉన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం లో ఆత్మకూరు నియోజకవర్గం శాసన సభ్యులుగా మంత్రి గా ఆత్మకూరు నియోజకవర్గం లో చేసిన అభివృద్ధి తన శ్రీరామ రక్ష అంటూ రామనారాయణ రెడ్డి భావిస్తున్నారు. రామనారాయణ రెడ్డి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా ఖరారు అయినా తరువాత వైస్సార్సీపీ నుంచి నేతలు వలసల వరద పారడం తో సంతోషం లో ముంచిఎత్తుతుంది. ప్రస్తుతం ఆత్మకూరు శాసన సభ్యులు గా ఉన్న మేకపాటి విక్రమ్ రెడ్డి తన విజయం కు సహకరించాలని ఓటర్ల ను అభ్యర్థిస్తున్నారు. తమకు అన్యాయం చేశారు అని నేతలు పార్టీ మారడం ఆయన కు తలనొప్పిగా మారింది. తమ నేత ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు, తన అన్న దివంగత మేకపాటి గౌతమ్ రెడ్డి పై ప్రజల అభిమానం తన విజయతీరాలకు చేరుస్తుందనే ధీమాతో మేకపాటి విక్రమ్ రెడ్డి ఉన్నారు.

**ఉదయగిరి నియోజకవర్గంలో..** ఉదయగిరి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా కాకర్ల సురేష్, వైస్సార్సీపీ అభ్యర్థి గా మేకపాటి రాజగోపాల్ రెడ్డి లు పోటీ లో ఉన్నారు. వీరిలో కాకర్ల సురేష్ అమెరికా లో పనిచేస్తూ గత మూడు సంవత్సరాలనుండి ఉదయగిరి నియోజకవర్గంలో తన స్వంత నిధులు తో అభివృధి పనులు తో పాటు సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారు. ఇదే సమయంలో తెలుగుదేశం పార్టీ కాకర్ల సురేష్ పేరు ప్రకటించింది. ఇప్పటివరకు అక్కడ ఉన్న తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బొల్లినేని వేంకట రామా రావు కు టికెట్ ఇవ్వకపోయినా పార్టీ లో జాతీయ ఉపాధ్యక్షులు స్థాయి ఇవ్వడం తో పాటు కాకర్ల సురేష్ ను గెలిపించుకొని రావాలని అధిష్టానం ఆదేశించడం తో కాకర్ల పాలిట వరం లాగా మారింది. ఉదయగిరి శాసన సభ్యులు గా ఉన్న మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఎమ్ ఎల్ సిఎన్నికల్లో పార్టీ నిర్ణయం కు వ్యతిరేకంగా ఓట్లు వేశారనే అభియోగం తో వైస్సార్సీపీ ఆయన్ను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. దీంతో మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆత్మకూరు, ఉదయగిరి స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం కోసం పనిచేస్తానని ప్రకటించడం తో ఆత్మకూరు వైస్సార్సీపీ అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి, ఉదయగిరి వైస్సార్సీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి లు ఆందోళన చెందుతున్నారు.

మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, బొల్లినేని వెంకట రామా రావు లు కలిసి పనిచేస్తుండడం తో తన విజయం కు నిదర్శనమని కాకర్ల సురేష్ చెబుతున్నారు. మేకపాటి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గం లో కొత్త గా పోటీ చేస్తుండడం జగన్ మోహన్ రెడ్డి సంక్షేమ ఫలాలు, వాలంటీర్లు వ్యవస్థ లు తనను కాపాడుతాయని రాజగోపాల్ రెడ్డి నమ్ముతున్నారు.

**కావలి నియోజకవర్గంలో...** కావలి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా కావ్య కృష్ణా రెడ్డి, వైస్సార్సీపీ అభ్యర్థి గా శాసన సభ్యులు రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి లు పోటీ లో ఉన్నారు. కావ్య కృష్ణా రెడ్డి పారిశ్రామిక వేత్త గా పేరు ఉంది. తనకు నియోజకవర్గం వ్యాప్తంగా చెడ్డ పేరు లేదు. కొత్త అభ్యర్థి కావడం తో నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన లు చేస్తున్నారు. నిరుద్యోగ నిర్మూలన, ఉద్యోగ అవకాశాలు, అభివృధి కి తమకు ఓట్లు వేయాలని అభ్యర్థిస్తున్నారు. వైస్సార్సీపీ అభ్యర్థి రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి నీ అసంతృప్తులు ఇబ్బంది పెడుతున్నారు. మాజీ శాసన సభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి పార్టీ మారీ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి కలవడంతో ప్రతాప్ కుమార్ రెడ్డి కలవరపడుతున్నారు. వీరిలో స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేసిన కాంగ్రెస్ తీర్థము పుచ్చుకున్న తన ఓట్లు చీలుతాయనీ బాధ పడుతున్నారు. కావలి అసెంబ్లీ పరిధిలో లో గత తన అనుచరుడు సుకుమార్ రెడ్డి చేసిన అవినీతి ఆయనకు తలనొప్పి తీసుకొని వస్తుంది. సుకుమార్ రెడ్డి నీ సస్పెండ్ చేశామని ప్రతాప్ కుమార్ రెడ్డి చెబుతున్న కూడా ప్రజలు అవినీతి నీ గుర్తు చేసుకుంటున్నారు. తన విద్యా సంస్థ లో జగనన్న సంక్షేమ పథకాలు, వాలంటీర్ వ్యవస్థ సచివాలయం వ్యవస్థ తనకు భారీ విజయం తెస్తాయని ప్రతాప్ కుమార్ రెడ్డి భావిస్తున్నారు.

**సర్వేపల్లి నియోజకవర్గంలో.....** సర్వేపల్లి నియోజకవర్గం లో వైస్సార్సీపీ అభ్యర్థి గా మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.పూర్తి గా ప్రకటించకున్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గా సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లు ప్రచారం చేస్తున్నారు. సర్వేపల్లి నియోజకవర్గం లో శంకుస్థాపన లు, ప్రారంభోత్సవాలు చేస్తూ కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రజల మన్నలు చూరగోనెందుకు ప్రయత్నం చేస్తున్నారు. తన ధన బలం, జగనన్న సంక్షేమ పథకాలు, సచివాలయం వ్యవస్థ తనను గెలిపించి తీరుతాయానే ధీమాలో కాకాణి గోవర్ధన్ రెడ్డి ఉన్నారు. అధికారికంగా ప్రకటించకున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నియోజకవర్గం మొత్తం విపరీతంగా పర్యటన చేస్తూ తెలుగుదేశంపార్టీ విజయం కోసం కృషి చేస్తున్నారు. కాకాణి అవినీతి పరుడు అని, భూ కబ్జా దారుడు అని ప్రశంగిస్తూ ప్రజలను ఆకర్షిస్తున్నారు. కానీ టికెట్ విషయంలో స్పష్టత రాకపోవడం తో ఆయన కు మైనస్ పాయింట్. ఈ స్థానంలో వైస్సార్సీపీకి చెందిన బడా కాంట్రాక్టు ను రంగం లోకి దింపి కాకాణి ధన బలం కు అడ్డుకట్ట వేయాలని తెలుగుదేశం అధిష్టానం భావిస్తున్నట్ల పుకార్లు ఉన్నాయి. తెలుగుదేశం పార్టీ లో ఎప్పుడు కొనసాగే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎన్నికలు తరువాత ఎమ్ ఎల్ సి ఇచ్చి మంత్రి పదవి ఇస్తామని సర్ది చెప్తున్నట్లు సమాచారం. తనపై ప్రజా బలం లేకున్నా ధనబలం తో గెలుస్తున్న కాకాణి నీ ధన బలం తోనే ఓడించాలనే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి భావిస్తున్నట్లు తెలుస్తుంది.

# కాకుపల్లి గ్రామంలో వైసీపీ ఖాళీ

## - పసుపుమయమైన గ్రామం.

**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్**నెల్లూరు రూరల్ నియోజకవర్గం లోని కాకుపల్లి గ్రామంలో వందలాది మంది నాయకులు, కార్యకర్తలు వైసిపిని వీడి కోటంరెడ్డి సోదరుల సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ టిడిపి అసెంబ్లీ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో పార్లమెంటు సభ్యుడుగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని, నెల్లూరు రూరల్ శాసనసభ్యులుగా తనను ఆశీర్వదించాలని కోరారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తరువాత మొదటిసారి కాకుపల్లి గ్రామానికి వచ్చానని అందరి ఆశీస్సులు తనకు కావాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ తిరిగి స్వర్ణాంధ్రప్రదేశ్ కావాలంటే అనుభవజ్ఞుడైన నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.రాష్ట్రంలోని ప్రజలంతా ఒక స్థిర నిర్ణయంతో వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీని ఇంటికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పై కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య, కోడూరు కమలాకర్ రెడ్డి, క్లస్టర్ ఇంఛార్జి సారంగం గున్నయ్య, కాకుపల్లి సర్పంచ్ కోసూరు సుభాషిణి, మండలపరిషత్



ఉపాధ్యక్షులు పల్లంరెడ్డి రవీంద్ర రెడ్డి, మదరాజుగూడూరు సర్పంచ్ చిట్టిబొయిన వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ నాయకులు కోసూరు కేశవులు గౌడ్, ఉప్పల ఈశ్వరయ్య గౌడ్, కుదుముల నాగేశ్వర్ గౌడ్, ఆరుగుంట మహిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పటిష్టంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి

సబ్ కలెక్టర్, కావలి, ఆత్మకూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు ఆర్డీవోలు, కోవూరు అసెంబ్లీ నియోజకవర్గానికి జాయింట్ కలెక్టర్, నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గానికి మున్సిపల్ కమిషనర్, నెల్లూరు రూరల్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఆర్డీవో నెల్లూరు, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గానికి స్పెషల్ కలెక్టర్ తెలుగు గంగ, ఉదయగిరి నియోజకవర్గానికి ఆత్మకూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వెంకటగిరి నియోజకవర్గానికి తిరుపతి సబ్ కలెక్టర్ రిటర్నింగ్ అధికారులుగా వ్యవహరిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు సెలవు దినాల్లో మినహా అన్ని రోజుల్లో నామినేషన్లను స్వీకరించనన్నట్లు ఆయన చెప్పారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సెక్యూరిటీ డిపాజిట్ గా 25 వేలు, అసెంబ్లీ నియోజకవర్గానికి రూ 10 వేలు చెల్లించాల్సి ఉంటుందని, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం మినహాయింపు ఉంటుందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నామినేషన్ తో పాటు అఫిడవిట్ ను అభ్యర్థులు ఫామ్ 26 ద్వారా అందజేయాల్సి ఉంటుందని, రిటర్నింగ్ అధికారి సమక్షంలో ప్రమాణం చేయాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ వేసే సమయంలో 100 మీటర్ల దూరం వరకే మూడు వాహనాలకు అనుమతి ఉంటుందని, ఆర్ వో చాంబర్లో అభ్యర్థితోపాటు మరో నలుగురికి ప్రవేశం ఉంటుందని చెప్పారు. జిల్లాలో 2460 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, నెల్లూరు రూరల్ సంబంధించి 10 ఆక్సిలరీ పోలింగ్ స్టేషన్లో ఏర్పాటుకు ఈసీఐ అనుమతి కోసం ప్రతిపాదనలు పంపినట్లు కలెక్టర్ చెప్పారు.

జిల్లాలో మొత్తం ఓటర్లు 2039215 మంది కాగా, పురుషులు 997908 మంది అని, స్త్రీలు 1041096, ఇతరులు 211 మంది అని కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో 53 ఎంసిసి బృందాలు, 78 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 81 ఎస్ ఎస్ టి బృందాలు, 20 వి ఎస్ టి బృందాలు నేటి నుంచి ఎన్నికల ప్రవర్తన నియమావళి పై తమ విధులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. సెక్షన్ 127 ఏ ప్రకారం అన్ని ప్రింటింగ్ ప్రెస్ ల నిర్వాహకులు తాము ప్రచురిస్తున్న అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలు, ఇతర ప్రచార ముద్రణపై ముందస్తుగా తమ అనుమతి పొందేలా ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు.

అలాగే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ నాయకుల ఫోటోలు, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే ప్రకటనలు, హోర్డింగులు ఈసీఐ నిబంధనల మేరకు తొలగించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. టీవీ ఛానళ్లు, సోషల్ మీడియా, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్ ఛానల్ మొదలైన ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన మాధ్యమాలు ప్రసారం చేసే అభ్యర్థుల ప్రకటనలు, బల్క్ ఎస్ఎంఎస్ లు, వాయిస్ మెసేజ్ లను ప్రసారం చేసే ముందు ఎం సి ఎం సి కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.

నెల్లూరు కలెక్టరేట్ లోని డిఆర్డిఏ కార్యాలయం మిద్దె పైన సమాచార శాఖ ఆధ్వర్యంలో మీడియా సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. పాత్రికేయులు ఎటువంటి ఫేక్ వార్తలను ప్రసారం చేయవద్దని, ప్రసారం చేసే ముందు వార్తలకు సంబంధించి ఏదైనా సందేహం ఉన్నచో మీడియా సెంటర్లో 24 గంటలు సమాచార శాఖ అధికారులు అందుబాటులో ఉంటారని, వారి ద్వారా పూర్తి వివరాలు తెలుసుకొని వార్తలు ప్రచురించాలన్నారు. అలాగే పత్రికల్లో చెల్లింపు వార్తలు (పెయిడ్ న్యూస్) ప్రచురించవద్దని, పెయిడ్ న్యూస్ పై ఎం సి ఎం సి ప్రత్యేక నిఘా పెట్టినట్లు కలెక్టర్ చెప్పారు.

ఓటర్లందరూ సెల్ ఫోన్ లో ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ద్వారా ఎపిక్ నెంబర్ ఆధారంగా తమ ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉందో తెలుసుకోవచ్చు అన్నారు. తమ నియోజకవర్గంలో పోటీ చేసే అభ్యర్థుల వివరాలు కూడా నో యువర్ కాండేట్ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని చెప్పారు. ఓటరు జాబితా కి సంబంధించిన ఓటరు తొలగింపులు ఇక ఉండవని, కొత్త ఓట్లు మాత్రం నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేసేందుకు, ఓటర్లందరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పాత్రికేయులు జిల్లా అధికార యంత్రాంగం తో సమన్వయంతో పని చేయాలని, మీడియా భాగస్వామ్యం ఎన్నికల ప్రక్రియలో అత్యంత కీలకమని కలెక్టర్ చెప్పారు. ప్రజలందరూ స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా దృఢ సంకల్పంతో ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలను చేపట్టినట్లు కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు, డి పి ఆర్ ఓ మోహన్ రాజు, ఇంజనీర్ కిషోర్, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

# బుక్కాపురంలో వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలానికి చెందిన బుక్కాపురం గ్రామంలో ఈరోజు ధరణి సేవా సమితి సౌజన్యంతో నయారా గ్రూప్ ఆఫ్ ఎనర్జీ ఆర్థిక సహాయంతో దాదాపు 5 లక్షల రూపాయల విలువైన రెండు వేల లీటర్ల త్రాగునీటి ఆర్ ఓ ప్లాంట్ ను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా బుక్కాపురం ఎంపీటీసీ శ్రీమతి ప్రసన్న గారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతమైన పేద ప్రజలు ఉన్నటువంటి బుక్కాపురం గ్రామంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ముందుకు వచ్చిన ధరణి సేవాసమితి మరియు నయారా గ్రూప్ ఆఫ్ ఎనర్జీ వారిని అభినందించడం జరిగింది. గ్రామ సర్పంచ్ చెరుకూరు రసూల్ మాట్లాడుతూ ఎంతోకాలంగా బుక్కాపురం గ్రామంలో ప్రజలు త్రాగునీటి కి ఇబ్బందులు పడుతున్నారని సుధీర ప్రాంతాల నుంచి తెచ్చుకుంటున్నారని ఈ వాటర్ ప్లాంట్ ద్వారా ప్రజల కష్టాలు తీరుతాయని తెలియజేశారు. ధరణి సేవాసమితి ప్రతినిధి యల్లాల రఘురామిరెడ్డి మాట్లాడుతూ వింజమూరు ప్రాంతానికి చెందిన కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వ శాఖ పారిశ్రామిక అనుమతులు కమిటీ సభ్యులు ప్రొఫెసర్ యల్లాల వెంకట రామిరెడ్డి మరియు ధరణి సేవా సమితి మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి యల్లాల మంజుల చొరవతో నెల్లూరు జిల్లాలో ఇప్పటివరకు కాటేపల్లి, ,శంఖవరం, బుక్కాపురం, వింజమూరులోని నడుమూరు, కొత్తూరు, నెల్లూరులోని జయభారత హాస్పెటల్ , మాముడూరు మహిమలూరు, కంభంపాడు, డీసీ పల్లి, చేజర్ల లోని ఉలవపల్లి , బుచ్చిరెడ్డిపాలెం మొదలైన 12 ప్రాంతాలలో ఇప్పటివరకు దాదాపు 60 లక్షల రూపాయలు విలువైన 2000 లీటర్ల త్రాగునీటి ఆర్వో ప్లాంట్లను ధరణి సేవా సమితి సౌజన్యంతో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, వేదాంత ఆయిల్ కంపెనీ , రిలయన్స్, కోరమాండల్, నయారా, స్పీక్, జేసెన్స్ మొదలైన పరిశ్రమల యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల ద్వారా ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందని వీటి ద్వారా అనేక వేల మంది ప్రజలకు తాగునీటిని అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బుక్కాపురం గ్రామ ఉప సర్పంచ్ శ్రీ కాటం రమణారెడ్డి, భయ్యపురెడ్డి శివప్రసాద్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## తెలుగు ప్రజల హృదయాలలో చిరంజీవి "అమరజీవి



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–**ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆత్మార్పణ చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల హృదయాలలో చిరంజీవిగా నిలిచిపోయారని బుచ్చిరెడ్డిపాలెం మండల విద్యాశాఖ అధికారి ఎం. దిలీప్ కుమార్ అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు 123 వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో, దండి ఉప్పు సత్యాగ్రహంలోనూ, సహాయ నిరాకరణ ఉద్యమలోనూ కీలకపాత్ర పోషించారని గుర్తు చేశారు. అంటరానితనం, అందరికీ దేవాలయ ప్రవేశం కోసం అలుపెరగని పోరాటం చేశారని పేర్కొన్నారు. అమరజీవి ధైర్యము, ఆత్మవిశ్వాసాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చింతంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, ఉపాధ్యాయులు నిర్మల, మున్వర్ అహ్మద్, వేణు, బ్రహ్మారెడ్డి,విజయ కుమారి, సి ఆర్ ఎం టి ఎస్.మల్లేశ్వర్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## మరల ముఖ్యమంత్రి

## జగన్మోహన్ రెడ్డి పీఠం అధిష్టించాలి



**బుచ్చిరెడ్డిపాలెం మేనేజర్ న్యూస్:–** బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీలోని మూడవ వార్డు ఇసుకపాలెంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు మరల ముఖ్యమంత్రి పీఠం అధిష్టించాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించారని, ఇంటింటికి వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా వారి కుటుంబాలకు అందుతున్న సంక్షేమ లబ్ధి వివరాలను వివరించి, ఈ ప్రాంతంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించి, జరగబోయే ఎన్నికల్లో నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే శ్రీ వేణుంబాక విజయ్ సాయి రెడ్డి గారిని, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే శ్రీ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి గారిని, మీ అమూల్యమైన ఈ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు వేసి గెలిపించాలని ప్రజలను కోరిన మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి . ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ నాయకుడు కోడూరు మధుసూదన్ రెడ్డి , ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షులు బట్టా విల్సన్ , డివిఎంసి మెంబర్ బట్ట ప్రవల్లిక, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు....

## కామాక్షితాయిని దర్శించుకున్న ఆడిట్ ఆఫీసర్

బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:– మండలంలోని జొన్నవాడ గ్రామంలో వెలసి ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవార్లనుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ శ్రీ జితేంద్ర నాథ్ శర్మ మరియు సీనియర్ ఆడిట్ ఆఫీసర్ శ్రీధర్ శనివారం నాడు శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ శ్రీ మావులూరు శ్రీనివాసులు రెడ్డి మరియు దేవస్థాన సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి శ్రీ విరుపావర్ఝుల గిరికృష్ణ అతిథులకు ప్రత్యేక దర్శనం కల్పించి శ్రీ స్వామి అమ్మవార్ల కు ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల శేష వస్త్రములు బహూకరించి తీర్థ ప్రసాదములు అందజేశారు.

## జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ........ ఆధ్వర్యంలో అదానీ కృష్ణపట్నం పోర్టులో శిక్షణ .



**ముత్తుకూరు, మార్చి 16 (మేజర్ న్యూస్)**జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఆదాని కృష్ణపట్నం పోర్టులో శిక్షణ కార్యక్రమం జరిగింది. రసాయన, జీవ, రేడియోలాజికల్ మరియు న్యూక్లియ సంఘటనలు జరిగినప్పుడు ఏ విధంగా ఎదుర్కోవాలి అనే అంశంపై సంబంధిత అధికారులకు మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. గత మూడు రోజులు పాటు కోస్ట్ గార్డ్ ,పోలీసు ,ఫైర్ సెక్యూరిటీ, కస్టమ్స్, మరియు పోర్టు లోని సంబంధిత అధికారులకు శిక్షణ మరియు అవగాహన నిర్వహించడం జరిగింది. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ మూడు రోజుల శిక్షణ అనంతరం మాక్డ్రిల్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదాని కృష్ణపట్నం పోర్టు సి ఓ ఓ రాజన్ బాబు పాల్గొని ప్రసంగించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజుల ప్రాథమిక శిక్షణ అనంతరంకెమికల్, బయోలాజికల్, రేడియోలాజికల్ మరియు న్యూక్లియర్ ఎమర్జెన్సీ మేనేజ్మెంట్పై నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఆధ్వర్యంలో పోర్టులో ఇచ్చినటువంటి శిక్షణ చాలా కీలకమైనదన్నారు. ఏదైనా విపత్తును ఎదుర్కోవడానికి సరైన సమయంలో ఎటువంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుంది అన్నారు. ఏదైనా ఓడరేవు లేదా విమానాశ్రయం ప్రత్యేకతను స్పందించి విపత్తును నుంచి కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి అన్నారు. పోర్ట్ టెర్మినల్స్ లేదా బెర్త్ల వద్ద ప్రమాదకర సంఘటన జరిగినప్పుడు త్వరితల స్పందించి విపత్తును ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ (ఎన్డిఎంఎ) ఎకెపిఎల్తో కలిసి ప్రాథమిక శిక్షణను నిర్వహించింద ని తెలిపారు. జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ తొలిసారిగా ఈ విధమైన శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోంది.గత నాలుగు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా వివిధ విమానాశ్రయాలు మరియు ఓడరేవులలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుంది రెండు సంవత్సరాలు గత రెండు సంవత్సరాల్లో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ రసాయన జీవ వీడియాలజికల్ మరియు న్యూక్లియర్ వంటి వాటి నుంచి విపత్తులను ఎదుర్కొనేందుకు 40 శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేసుకుంటుంది. ఈ కార్యక్రమం లో జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ సీనియర్ కన్సల్టెంట్. రజనీష్ పిప్లానీ బృదం .ఆల్ ఇండియా నుండి ఫ్యాకల్టీఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ న్యూఢిల్లీ మరియు నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ న్యూఢిల్లీ అలాగేబెంగుళూరులోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ అండ్ న్యూరోసైన్సెస్ నుండి ఫ్యాకల్టీగావిచ్చేశారుజిల్లా విపత్తు నిర్వహణ అథారిట జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ వై. వీర శేఖర్,. ఎకెపిఎల్ హెడ్ కార్పోరేట్ అఫైర్స్ కె. ఎం. రామ్, హెచ్ ఆర్ డిజిఎం సిహెచ్.శ్రీనివాసులు, సెక్యూరిటీ సీనియర్ మేనేజర్ ఎం ఎన్ వి ఈవీఎస్ కుమార్, పోర్ట్ అగ్నిమాపక శాఖ ఇన్ఛార్జ్ జి. రవీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఇంటి స్థలం మంజూరులో మాయాజాలం



ఒకే పట్టా నెంబర్ ఇద్దరికీ ఇచ్చిన వైనం

పేదల పట్టాను అగ్రకులాలకు ఇచ్చిన వైనం

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పట్టణంలో జగనన్న ఇస్తున్న ఇంటి స్థలము ఒకే పట్టా ను రెవెన్యూ అధికారులు ఇద్దరికీ ఇవ్వటంతో భవనం నిర్మించుకునే విషయంలో ఇరువురు ఒకే పట్టా నెంబర్ చూపించడంతో గొడవకు దారి తీసింది. విరాలకెళితే వింజమూరు పట్టణంలోని సుజాతనగర్ కాలనీలో నివసిస్తున్న నూతలపాటి మాధవి కి సర్వే నంబర్ 1610లో 125వ ప్లాట్ నెంబర్ కేటాయించారు. అయితే తన కన్న కొడుకు అనారోగ్య కారణంగా కొంతకాలం చెన్నైలో ఆసుపత్రిలో ఉన్నారు. ఈలోపే రెవెన్యూ అధికారులు ఆ పట్టాను మరొకరికి కట్టబెట్టారు. విషయం తెలుసుకున్న నూతలపాటి మాధవి ఆమె భర్త అధికారులను నిలదీయగా నిర్లక్ష్యంగా వీఆర్వో ఎక్కడో పొరపాటు జరిగిందని చెబుతున్నారు, కానీ మాకు న్యాయం జరగటం లేదని బాధితులు వాపోయారు. కన్న కొడుకుని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న మాకు వీఆర్వో అన్యాయం చేశాడని బాధితులు వాపోయారు. ఇకనైనా అధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని వారు కోరుకుంటున్నారు.

# వైసిపి నాయకుల సంబరాలు

**ఉదయగిరి మేజర్ న్యూస్.**ఉదయగిరి నియోజకవర్గం వైసీపీ అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి శనివారం పేరు ఖరారు చేయడంతో ఉదయగిరి సర్పంచ్ ఆధ్వర్యంలో పాత పంచాయతీ బస్టాండ్ సెంటర్లో వైసిపి కార్యకర్తలు నాయకుల మధ్య బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో వైసీపీ కన్వీనర్ గానపెంట ఓబుల్ రెడ్డి గడియాల్ ఎస్దాని సందాని ఉప్పుటూరు శ్రీనివాసులు పెంచలయ్య సురేష్ ఉప్పుటూరి రమణ ఇతరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో నిరుపయోగభవనాల మయం

### -లక్షలాది రూపాయల నిధులు వ్యయం

### -అంతులేని నిర్లక్ష్యానికి సాక్ష్యం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలంలో ప్రభుత్వం లక్షలాదిరూపాయల వ్యయంతో అనేక భవనాలు నిర్మించగా వినియోగం లేకపోవడం, నిధుల కొరతతో కొన్ని భవనాల పనులు నిలిచిపోవడం అత్యధికంగా ఉంటూ అంతులేని నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యాలుగా దర్శనమిస్తున్నాయి. పట్టణంలోని ఇరిగేషన్,మున్సిపల్,సోమశిల ప్రాజెక్టు కార్యాలయాల సముదాయ ఆవరణలో ఓ మూలన చెట్లమధ్య నిర్మిణం నలిచిపోయిన భవనం దర్శనమిస్తోంది, ఆభవనం పరిస్థితి గురించి ఆరా తీయగా దాదాపు 12సంవత్సరాల క్రితం మెప్మా కార్యాలయ భవనమని తెలిపారు. ఆత్మకూరు మున్సిపాలిటిగా అప్‌గ్రేడ్ అయ్యాక మహిళలకు సంబంధించి మెప్మా కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈకార్యాలయానికి భవననిర్మాణం కోసం అప్పట్లో ప్రభుత్వం 25లక్షల రూపాయలు మంజేరు చేయగా కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి పునాదులు, శ్లాబ్‌లెవల్‌వరకు గోడలు నిర్మించి అర్ధాంతరంగా పనులు నిలిపివేశారు. అప్పట్లో అంచనాలు తక్కువవేశారన్న కారణంగా కాంట్రాక్టర్ పనులను నిలిపివేశారని, అప్పటినుండి ఈభవనం నిర్మాణంకు నోచుకొనక గోడలకే పరిమితమై కంపచెట్ల మద్య కన్పిస్తోంది. ఈభవనం పనులు పూర్తిచేయాలన్న ఆలోచనే లేకపోయింది. మెప్మా కార్యాలయాలను మహిళల సౌలభ్యం కోసం ఆత్మకూరు పట్టణంలోని పంటవీధి ప్రాంతంలో 13లక్షల రూపాయలతో ఒక భవనం, ఇరిగేషన్ కార్యాలయం వద్ద 25లక్షల రూపాయలతో మరో భవనం నిర్మించేలా ప్రభుత్వం మంజూరు చేసింది. పంటవీధిలోని భవనాన్ని పూర్తిచేశారు. అయితే ఇరిగేషన్ కార్యాలయ ఆవరణలో అధునాతనంగా మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మించడంతో అందులోనే ఒక భవనాన్ని మెపా& మ కార్యాలయానికి కేటాయించగా అక్కడ కొనసాగుతోంది. పంటవీధిలోని మెప్మా భవనాన్ని వార్డు సచివాలయానికి కేటాయించగా కొనసాగుతోంది. అయితే పనులు నిలిచిపోయిన భవనం మాత్రం చుట్టూరా కంపచెట్లతో ఉండగా దాన్ని ఎవరైనా చూడడం కానీ, పరిశీలించడం కానీ, తదుపరి చర్యలు తీసుకునే యోచన చేయడం కానీ జరగలేదు. ఈలెవల్ పనులకు వెచ్చించిన నిధులు వృధా అయినట్లేనని సర్వత్రా భావిస్తున్నారు, ఆత్మకూరు మండలంలో అనాదిగా లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన అనేక భవనాలను వినియోగించకుండా వదిలేయడం, కొన్ని భవనాలు పనులు ప్రారంభించి నిధులకొరత అంటూ అర్ధాంతరంగా నిలిచిపోయి దర్శనమిస్తుండడం, ఈవిషయాన్ని పదేపదే పత్రికలు ఘోషించినా పట్టించుకునే నాధుడు లేకపోవడం పరిపాటిగా మారింది. ఆత్మకూరు పట్టణంలో ఆర్డీవో,తహశిల్దారు కార్యాలయాల భవనాలు దశాబ్దకాలంగా పనులు పూర్తికాకుండా దర్శనమిస్తున్నాయి. ఫారెస్ట్ శాఖ గతంలో సాధారణ, సోషల్‌ఫారెస్ట్, తెలుగుగంగ విభాగాలుగా ఉండగా మూడు కార్యాలయాలు, ముగ్గురు రేజర్‌లకు, సిబ్బందికి క్వార్టర్స్, నెల్లూరుపాళెం చెక్‌పోస్ట్ వద్ద క్వార్టర్లు నిర్మించగా కొంతకాలానికి తెలుగుగంగ విభాగాన్ని తరలించగా అప్పటినుండి సాధారణ అటవీవిభాగ కార్యాలయ భవనం మాత్రమే వినియోగంలో ఉండగా మిగతావన్నీ నిరుపయోగంగా శిధిలమవుతున్నాయి. కరటంపాడు మజరా సాతానుపల్లిలో ఈగ్రామాన్ని వరదలదృష్ట్యా ఎగువప్రాంతానికి తరలించాలంటూ లక్షలాది రూపాయలు వెచ్చించి పట్టాపొలాన్ని కొనుగోలు చేసి గ్రామస్థులకు పట్టాలిచ్చారు. వారు అక్కడకు నివాసాలు వెళ్ళకుండానే ముందస్థుగా ఒక వంతెన, ఒక కమ్యునిటిహాల్, ఒక పాఠశాల భవనాలను దాదాపు 17లక్షల రూపాయల వ్యయంతో నిర్మించగా అవి నిరుపయోగంగా శిధిలమవుతున్నాయి. పాతజంగాలపల్లిలో పాఠశాలలేకుండానే ఒక భవనం నిర్మించగా వినియోగించకుండానే శిధిలమై గత ఏడాది తొలగించారు. మహిమలూరులో ఒక డ్వాక్రాభవనం నిధుల కొరతతో రెండుదశాబ్దాలుగా పనులు పూర్తికాకుండా నిరుపయోగంగా దర్శనమిస్తోంది. ప్రభుత్వం కొంతమేరకు నిధులు మంజూరు చేయడం, అర్ధాంతరంగా పనులు నిలిచిపోతుండడం, పూర్తిగా నిధులిచ్చిన భవనాలు పూర్తయినా వినియోగంలో లేకపోవడం జరుగుతుండగా రికార్డులను బట్టి కానీ, నేరుగా కానీ ఈపరిస్థితి ఎందుకుంది, ఏంచేయాలి, వినియోగంలోకి తెచ్చేదెలా అని యోచించే పరిస్థితే కానరావడం లేదు. అవసరమైనచోట భవనాలు కావాలన్నా మంజూరు కాకున్నా సాతానుపల్లి, పాతజంగాలపల్లి లాంటి చోట్ల అనవసరంగా లక్షలరూపాయల నిధులు వ్యయం చేయడాన్ని మరి అధికారులు ఎలా భావిస్తుంటారో అని పలువురు వ్యాఖ్యానిస్తుంటారు. మరి ఏదేని స్పందన లభిస్తుందేమో చూడాల్సి ఉంది.

## రాష్ట్రంలో దుర్మార్గపు, అవినీతి, అక్రమాల పాలనం

### -తరిమేందుకు సిద్ధమవుదాం

### -ఆత్మకూరులో దేశం విజయకేతనం తథ్యం

### -మాజీ మంత్రి "ఆనం"



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో దుర్మార్గపు, అప్రజాస్వామిక, రాజ్యాంగవిరుద్ధ, అవినీతి, ఆక్రమాల పాలన సాగుతుందని, ఈ ఎన్నికల ద్వారా తరిమేందుకు సిద్ధమవుదామని, ప్రజలంతా సిద్ధంగానే ఉన్నారని, ఆత్మకూరు నియోజకవర్గంలో తెలుగుదేశం విజయకేతనం తథ్యమని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామాజీ మంత్రివర్యులు, వెంకటగిరి శాసనసభ్యులు, ఆత్మకూరు తెలుగుదేశం అభ్యర్థిగా నియమితులైన ఆనం రామనారాయణరెడ్డి తీవ్రంగా వైసిపి పాలనపై తీవ్రంగా ధ్వజమెత్తి దుయ్యబట్టారు. శనివారం ఆత్మకూరులోని రవితేజ కాళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆదివారం గుంటూరు జిల్లా చిలకలూరిపేటలో జరుగనున్న అపూర్వషబలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ, తెలుగుదేశం జాతీయఅధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, జనసేన వ్యవస్థాపక అధ్యక్షులు పవన్‌కళ్యాణ్‌లు పాల్గొని ప్రసంగిస్తారని, ఈ సభకు ఆసక్తిగలవారిని తరలిరావాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ మూడుపార్టీల ఉమ్మడి కూటమి చారిత్ర్యాత్మిక అవసరమని, దుర్మార్గపు పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రిని, ఆపార్టీని సాగనంపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని,ప్రజాస్వామ్యపరిరక్షణకోసం, రాజ్యాంగపరిరక్షణకోసం, రాష్ట్రంలో అవినీతి,అరాచకాలు, ఇసుక,గ్రావెల్ తదితర మాఫీయాల నిరోధం కోసం ఈముగ్గురి కలయిక, సమావేశం అత్యంతావశ్యకమని ఆనం పేర్కొన్నారు. రాష్ట్రంలో దుర్మార్గపుపాలన అంతమొందించేందుకే ఈ 3పార్టీలు కలిశాయన్నారు. ఏపి రాజకీయచరిత్రలో ఇది ఒక చారిత్ర్యాత్మికఘటన అని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర భవితవ్యం ఈ ఎన్నికలపై ఉందని, అందరూ ఆలోచించాలని, ఈ పాలనలో ఎస్సీ,ఎస్టీ,బిసి,మైనారిటీలు నలిగిపోతున్నారని, అనేక పథకాలకు దూరమవుతున్నారని, దాడులు,దౌర్జన్యాలకు గురవుతున్నారని, బటన్‌నొక్కుడు అంటూ మభ్యపెడుతున్నారని, ప్రజలవేళ్ళతోనే వారి కళ్ళనే పొడుస్తున్నారని రామనారాయణరెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఆత్మకూరులో చూస్తే పదేళ్ళుగా అభివృద్ధి శూన్యమని, అధికారంలోఉన్నా అభివృద్ధి లేనేలేదని, పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని, గతంలో తన హయాంలో జరిగిన అభివృద్ధి మాత్రమే కన్పిస్తుందని, మళ్ళీ పూర్వవైభవం రావాలంటే తెలుగుదేశం విజయం సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆనం పేర్కొన్నారు. వ్యక్తులు ప్రధానం కాదని, పార్టీలు, విధివిధానాలు, సాధిస్తున్న అభివృద్ధి, అసలైన సంక్షేమం, గతంలో ఉన్న పథకాలు తదితరులను అందరూ ఆలోచించాలని ఆయన కోరారు. ఎన్నికలకోడ్ వచ్చేసిందని, అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు స్వతంత్రులయ్యారని, ఎలాంటి వత్తిళ్ళకు తొంగాల్సిన అవసరం లేదని, అందరూ జాగ్రత్తగా ఎన్నికల కమీషన్ నియమావళిమేరకు విధులు నిర్వహించాలని ఆయన కోరారు. ఆత్మకూరులో తాను టిడిపి అభ్యర్థిగా పోటీచేయనున్నానని, త్వరలో రవితేజ కళ్యాణమండపంలో పార్టీ ఎన్నికల కార్యాలయం ప్రారంభిస్తామని, ఎన్నికలనంతరం శాశ్వతంగా పార్టీ కార్యాలయం ఏర్పాటు చేస్తామని, నియోజకవర్గంలోని టిడిపి,బిజెపి,జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఎన్నికల ప్రచారం ప్రణాళికాబద్దంగా నిర్వహిస్తామని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. అనంతరం ఆయన టిడిపి ముఖ్యులతో సమావేశమయ్యారు. తదుపరి ఐటి ప్రొఫెషనల్స్‌తో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో నియోజకవర్గ టిడిపి పరిశీలకులు బుల్లెట్‌రమణ,రాష్ట్ర టిడిపి కార్యదర్శి దావా పెంచలరావు, ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, ఆత్మకూరు మండల టిడిపి అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతావిజయభాస్కరరెడ్డి, జిల్లా తెలుగుదేశం,తెలుగురైతు నాయకులు చంద్రా వెంకటసుబ్బానాయుడు, మద్దినేని నారాయణ, తెలుగుయువత జిల్లా నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మున్సిపల్ కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్‌బాషా, టిడిపి నాయకులు గోరీషబ్బీర్, కిలారి సుబ్రహ్మణ్యం నాయుడు, తోడేటి వెంకటయ్య, చిట్టమూరు వెంకటేశ్వర్లురెడ్డి, దోర్నాదుల సురేష్‌బాబు, తోట సుబ్బారావు, మర్రిపాడు, అనంతసాగరం, చేజర్ల, సంగం మండల టిడిపి అధ్యక్షులు ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, సద్దా రవీంద్రారెడ్డి, రావి లక్ష్మినరసారెడ్డి, జి.శ్రీనివాసయాదవ్, మర్రిపాడు మండల టిడిపి నాయకుడు యర్రమల్ల చిన్నారెడ్డి, జిల్లా తెలుగుమహిళ అధికారప్రతినిధి కె.రమణమ్మ, నియోజకవర్గ తెలుగుమహిళ అధ్యక్షురాలు కొర్రపాటి మంజులానాయుడు,చేజర్ల మండల టిడిపి నాయకుడు చీర్ల వెంకటేశ్వర్లు, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధికి చిరునామా జగనన్నపాలన -ఎమ్మెల్యే "మేకపాటి"





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి చిరునామా జగనన్న ప్రభుత్వమని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం విజయీభవయాత్రలో భాగంగా విక్రమ్‌రెడ్డి మండలంలోని ఆరవేడు, ఆరవేడుజంగాలపల్లి, బి.చిరువెళ్ళ, చిరువెళ్ళకండ్రిక తదితర గ్రామాల్లో పర్యటించారు. ఆయనకు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఆయా గ్రామాల్లోని అన్ని ప్రాంతాల్లో పార్టీకి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే అందరికీ అభివాదం చేస్తూ పర్యటించారు. అందరికీ అభివాదం చేస్తూ ఏదేని సమస్యలు గురించి చెబితే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ విజయీభవయాత్రను కొనసాగించారు. వివిద అభివృద్ధి పనులను కూడా ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూాయా గ్రామాల అభివృద్ధి, సంక్షేమాభివృద్ధికి ప్రభుత్వం కోట్లాదిరూపాయల నిధులు కేటాయించి పలు అభివృద్ధి, మౌళికవసతుల కార్యక్రమాలను నిర్వహించారని, రెవిన్యూ సమస్యలు పరిష్కారమయ్యాయని, ఇచ్చిన మాటకు కట్టుబడే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని, ప్రజలందరూ మళ్ళీ ఆశీర్వదించి రాష్ట్రంలో 175కు175 స్థానాల్లో వైసిపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మండలాధ్యక్షుడు , జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మండల మాజీ జెడ్పిటిసి మెంబర్, ఆత్మకూరు మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, జెడ్పిటిసి మెంబర్ పెమ్మసాని ప్రసన్నలక్ష్మి, ఆరవేడు, బి.చిరువెళ్ళ సర్పంచ్‌లు సూరం ప్రసాద్‌రెడ్డి, బొలిగర్ల వెంకటేశ్వర్లు,మండల జెసిఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్రనాయుడు, మండల వైసిపి కన్వీనర్ చిట్టమూరు జితేంద్రనాగ్‌రెడ్డి, పలువురు వైసిపి నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## .నబ్బీనగరంలో పోషణ్‌పక్వాడ్ కార్యక్రమం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం నబ్బీనగరం అంగన్‌వాడీకేంద్రంలో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ్‌పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా పౌష్టికాహార అవగాహనా సదస్సు నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ&, పరిస్థితి, ఎవరికైనా రక్తహీనత ఉందా అనే అంశాలను పరిశీలించారు. పోషకాహం, టీకాలు తదితర అంశాల గురించి ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత అందరికి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎన్.కేశవనారాయణమ్మ, ఏఎన్ఎం లీలావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు సి.హెచ్.రత్నమ్మ, వి.శ్రీదేవి, కె.దేవసేన, ఎస్.దొరసానమ్మ, ఏ.కృష్ణకుమారి, పలువురు గర్భిణీలు, బాలింతలు, కిశోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో లోక్‌అదాలత్‌లో 55కేసులు పరిష్కారం

### -16.47లక్షల రుసుము వసూలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని సీనియర్ సివిల్‌జడ్జి బి.రాజేష్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక సీనియర్ సివిల్‌జడ్జికోర్టు, జూనియర్ సివిల్‌జడ్జికోర్టు, స్పెష్ కోర్టుల పరిధిలోని మొత్తం 55కేసులు పరిష్కారమయ్యాయి. సీనియర్‌సివిల్‌జడ్జికోర్టుకు సంబంధించి 3కేసులు పరిష్కారం కాగా 4,70,000రూపాయల రుసుము వసూలైంది. జూనియర్ సివిల్‌జడ్జికోర్టుకు సంబంధించి 38కేసులు పరిష్కారంకాగా 1,16,750రూపాయలు వసూలయ్యాయి. బ్యాంకు కేసులు 113కు సంబంధించి 10లక్షలా60వేల రూపాయలు వసూలయ్యాయి. ఈకార్యక్రమంలో కోర్టు పరిధిలోని పోలీస్ అధికారులు, న్యాయవాదులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు చిరస్మరణీయుడు.

### -అమరజీవి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోసం అమరణ నిరాహార దీక్ష చేసిన మహోన్నత వ్యక్తి.

### జిల్లా జడ్జి జింకా రెడ్డి శేఖర్.



**నెల్లూరు మేజర్ న్యూస్:** ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి, ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు, ఆంధ్రులకు చిరస్మరణీయుడనీ ఉమ్మడి నెల్లూరు జిల్లా వినియోగదారుల కోర్టు జడ్జి జింకా రెడ్డి శేఖర్ అన్నారు. శనివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలోని గోల్డెన్ జూబిలీ భవన్ లో పొట్టిశ్రీరాములు విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మీడియా తో మాట్లాడుతూ భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడయ్యాడు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన కావ్య కృష్ణారెడ్డి.







**కావలి మేజర్ న్యూస్ :**కావలి అసెంబ్లీ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి శనివారం కావలి ట్రంకు రోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, అలుపెరగ సంఘ సేవకుడు ,ఆదర్శ గాంధీయవాది అమరజీరి పొట్టి శ్రీరాములు కు భారతరత్న ఇవ్వాలని తెలిపారు. శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర కోసం అమర ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి అసువులు బాసిన త్యాగస్సి లేని ఆయన చేసిన సేవలను కొనియాడారు. 1942లో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడి జైలు జీవితం అనుభవించారని తెలిపారు. దేశంలో తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కోసం త్యాగం చేసిన ధన్యజీవి పొట్టి శ్రీరాములు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అలేఖ్య టిడిపి నాయకులు తిరువీధి ప్రసాదు, ఆర్యవైశ్యులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నారాయణ హాస్పిటల్ లో విజయవంతంగా ఇ. ఎన్. టి శస్త్ర చికిత్స.

**నెల్లూరు మేజర్ న్యూస్:** నారాయణ హాస్పిటల్ లో క్లిష్టమైన, అరుదైన ఇ. ఎన్. టి శస్త్ర చికిత్స విజయవంతమైంది. మాట్లాడుతూ పొదలకూరు ప్రాంతానికి చెందిన అభినందన్ అనే బాలుడు ఆరు నెలలుగా ముక్కు ద్వారా ఊపిరి తీసుకునేందుకు చాలా ఇబ్బంది పడుతూ, ప్రియమైన తలనొప్పి ఉండడంతో అతని తల్లిదండ్రులు, నారాయణ హాస్పిటల్ ఇ ఎన్ టి విభాగాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి హరి ప్రసాద్ రెడ్డి క్లిష్టమైన, ఖరీదైన శస్త్ర చికిత్సలను, ఆరోగ్య శ్రీ పథకంలో ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. అనంతరం ఇ ఎన్ టి విభాగాధిపతి డాక్టర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఇటువంటి సమస్య పెద్దవారిలో వస్తుందని, చిన్నపిల్లలో చాలా అరుదుగా కనిపిస్తుంది అన్నారు. అన్ని విభాగాలు ఒకే చోట ఉన్న కారణంగా, శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ ఇంద్రనీల్, డాక్టర్ షైనీ హాస్పిటల్ ఎజిఎం శేఖర్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.




## దశాబ్ధకాలంగా తీరని రెవిన్యూభవనాల ఆశలు

### -అరాకొరా సౌకర్యాలతో ఆర్డీవో కార్యాలయం

### -పట్టల కప్పుతో తహాశిల్దారు ఆఫీస్







**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో ఒకటికాదు,రెండుకాదు పదేళ్ళుగా రెవిన్యూ కార్యాలయాల స్వంత భవనాల ఆశలు తీరడంలేదు. అవస్థలు తొలగడం లేదు. అరాకొరా వసతులతో ఆర్డీవో కార్యాలయం కొనసాగిస్తుండగా పైకప్పుకు తార్పాలిన్ పట్టలు కప్పికొని చినుకులు లోపలపడకుండా, రికార్డులు తడవకుండేలా సిబ్బంది నానా అవస్థలతో కొనసాగించుకుంటున్నారు. ఆత్మకూరులో తహాశిల్దారు కార్యాలయానికి, ఆర్డీవో కార్యాలయానికి నూతన భవనాల నిర్మాణం కోసం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి 3కోట్ల రూపాయలు మంజూరు చేయించగా ఆభవనాల నిర్మాణాలు ఈనాటికికూడా పూర్తికాకుండా దర్శనమిస్తున్నాయి. ఆత్మకూరు ప్రజల చిరకాలవాంఛగా ఉన్న రెవిన్యూ డివిజన్ కలనెరవేరి దశాబ్ధం దాటినా ఆకార్యాలయానికి నూతన భవనాల ఆశమాత్రం ఇంకా నెరవేరలేదని సర్వత్రా అభిప్రాయపడుతున్నారు. 2013లో ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ గా ఏర్పడింది. 10మండలాల ప్రజలకు రెవిన్యూ డివిజన్ చేరువైంది. అప్పట్లోనే ఆర్డీవో కార్యాలయ భవనాలకు నిధులు కూడా మంజూరుకాగా పనుల ప్రారంభంలో అంతులేని జాప్యం జరిగి ఎట్టకేలకు ఐదేళ్ళ క్రితం ప్రారంభమయ్యాయి. కానీ నిధులు విడుదల కానందున పనులు అర్ధాంతరంగా నిలిచిపోయి ఆ భవనాల గోడలు దర్శనమిస్తున్నాయి. అనాదిగా ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ కావాలి, ఇక్కడ సబ్‌కోర్టు ఏర్పాటు కావాలి అని దశాబ్దాల తరబడి ఈప్రాంత ప్రజలు కోరుకుంటుండేవారు. 2012లో ఇక్కడ ఎమ్మెల్యేగా, రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరును మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయించడంతోపాటు తనకు సన్నిహితులుగా ఉన్న అప్పటి రెవిన్యూ మంత్రి డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డితో మాట్లాడి ఆత్మకూరు రెవిన్యూ డివిజన్ ప్రతిపాదించి మంజూరు చేయించారు. 2013జూన్25 వ తేదీనుండి ఆత్మకూరులో రెవిన్యూ డివిజన్ సేవలు ఆరంభమయ్యాయి. ఆత్మకూరు, అనుమసముద్రంపేట, అనంతసాగరం, వింజమూరు,కలువాయి,చేజర్ల,సంగం,సీతారామపురం,ఉదయగిరి,మర్రిపాడు మండలాలు ఈ రెవిన్యూ డివిజన్‌పరిధిగా ప్రభుత్వం నిర్ణయించింది. జల్లాల పునర్విభజనలో వింజమూరు మండలాన్ని కావలి డివిజన్‌లో చేర్చారు. ఇక్కడ రెవిన్యూడివిజన్ ఏర్పాటుతో ఈ మండలాల ప్రజలు నెల్లూరు,కావలి,గూడూరు ఆర్డీవో కార్యాలయాలకు వెళ్ళే బెడద తప్పింది. ఆర్డీవో కార్యాలయాన్ని తాత్కాలికంగా స్థానిక మండలపరిషత్ సమావేశమందిరం, పాత కార్యాలయంలో ఏర్పాటు చేయగా నేటికీ అక్కడే అరాకొరా వసతులతో కొనసాగుతోంది. ఆర్డీవో కార్యాలయం ఆత్మకూరుకు రావడంతో రెవిన్యూపరమైన అంశాలకు దూరప్రాంతాలకు వెళ్ళకుండా ఇక్కడే సేవలందుతున్నాయని సంబరపడుతుండగా వసతులు సక్రమంగా లేని భవనాల్లో ఇంకా కొనసాగుతుండడం విచారకరమంటున్నారు. అప్పట్లో ఆర్డీవో, తహాశిల్దారు,సబ్‌ట్రెజరి కార్యాలయాలకు నూతన భవనాల నిర్మాణం కోసం 3కోట్ల రూపాయలను ఆనం రామనారాయణరెడ్డి మంజూరు చేయించారు. అయితే అందులో సబ్‌ట్రెజరి శాఖ వారు మాత్రం తాము ప్రత్యేకంగా నిదులు మంజూరు చేసి ఒకే కాంప్లెక్స్‌గా కాకుండా స్వంతంగా నిర్మించుకొని ప్రారంభించుకున్నారు.. కాగా ఆర్డీవో, తహాశిల్దారు కార్యాలయాల భవనాల నిర్మాణ పనులు ఎట్టకేలకు ఐదేళ్ళక్రితం ప్రారంభించారు. కానీ కాంట్రాక్టరుకు బిల్లులు చెల్లించనందున నిర్మాణం శ్లాబ్ దశలో అర్ధాంతరంగా నిలిచిపోయాయి. ఇక ఆభవనాల నిర్మాణ పనులు ఇప్పట్లో పున:ప్రారంభమయ్యేలా లేవని సర్వత్రా వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వం పరిశీలించి నిధులు విడుదల చేసి ఈ భవనాలు పూర్తిచేయించేలా, నూతన భవనాల్లో ఆర్డీవో కార్యాలయం నిర్వహించేలా చూడాలని సర్వత్రా కోరుతున్నారు. మరో రెండునెలల్లో ఎన్నికలు రానుండగా ఈలోగా మరి నిధులు మంజూరై పనులు ప్రారంభించి పూర్తిచేయడం గగనమే అంటూ జనాలు నిట్టూర్పు విడుస్తున్నారు.

## పొదలకూరులో ఘనంగా పొట్టి శ్రీరాముల జయంతి వేడుకలు....



**పొదలకూరు మేజర్ న్యూస్..**పట్టణంలో శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. పంచాయతీ బస్టాండ్ లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పొదలకూరు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆదూరు వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం అమరజీవి చేసిన సేవలను కొనియాడారు

## డి డి ఓ చక్రం వెంకటేశ్వర్లు ముదివర్తికి బదిలీ.



**ముత్తుకూరు, మార్చి 16( మేజర్ న్యూస్)** ముత్తుకూరు గ్రామ సచివాలయం డిడిఓ గా పనిచేస్తున్న చక్రం వెంకటేశ్వర్లు బదిలీ ఆయ్యారు. ఈ మేరకు ముదివర్తి గ్రామపంచాయతీకి చక్రం బదిలీ కావడం జరిగింది .జిల్లా స్థాయి అధికారులు ఉత్తర్వులు జారీ చేయగా ఈ విషయాన్ని మండల స్థాయి అధికారులు శనివారం తెలిపారు. ఈ నేపథ్యంలో ముత్తుకూరు గ్రామ సచివాలయం డి డి వో గా మరొకరికి బాధ్యతలు అప్పగించారు. పిడతా పోలూరు గ్రామ సచివాలయం డి డి వో గా పనిచేస్తున్న శేషగిరి ప్రభుత్వం ఆదేశాల మేరకు ముత్తుకూరు గ్రామ సచివాలయం డిడిఓ గా నియమితులు కావడం జరిగింది. ఇక్కడ పని చేస్తూనే పిడతా పోలూరు గ్రామ సచివాలయం ఇన్చార్జిగా పనిచేస్తారని అధికారులు పేర్కొన్నారు. ముత్తుకూరు సచివాలయం డిడిఓ గా చక్రం వెంకటేశ్వర్లు పనిచేసిన రోజులు సమయస్ఫూర్తిగా రాణించారు.

## సోమవారం నుంచి ఒంటిపూట బడులు-

### ఎంఈఓ మస్తాన్వలి



**సీతారాంపురం మేజర్ న్యూస్** మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, పాఠశాలలకు సోమవారం నుంచి ఒంటి పూట బడులు ప్రారంభమవుతాయని మండల ఎంఈఓ ఎస్కే మస్తాన్వలి తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 వరకు విద్యార్థులకు తరగతులు నిర్వహణ ఉంటుందని తెలిపారు. పదవ తరగతి పరీక్ష కేంద్రాలుగా ఉన్న పాఠశాలలకు మధ్యాహ్నం 1.00గంట నుండి 5.00 గంటల వరకు పాఠశాలలో నిర్వహించాలని తెలిపారు. వేసవికాలం దృష్ట్యా పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలవకుండా తరగతులు నిర్వహించాలని తెలిపారు.

# పకడ్బందీగా పదో తరగతి పరీక్షలు నిర్వహణ

### -ఈనెల 18 నుంచి 30వ తేదీ వరకు పరీక్షలు.

### 176 కేంద్రాల్లో పరీక్షలకు ఏర్పాట్లు-

### విద్యాశాఖ జెడి రామలింగం

**నెల్లూరు మేజర్ న్యూస్:** జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులందరూ సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని విద్యాశాఖ జెడి మువ్వా రామలింగం సూచించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై శనివారం స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరములో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా శాఖ జె. డి. రామలింగం మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 30వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. సిబ్బంది కి అధికారులకు అందజేసిన విధులు నిర్వహణ బుక్ లెట్ ను ప్రతి ఒక్కరు అనుసరించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్ లను అనుమతించవద్దని అధికారులు తమ ఫోన్లను సెక్యూరిటీ సిబ్బంది కి అప్పగించాలన్నారు. పాత్రికేయులను అనుమతించరాదు అని తెలిపారు. ఎవరికి వారే నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలన్నారు. తప్పు జరిగితే విధులలో ఉన్నా వారే బాధ్యులు అవుతారన్నారు. ఎన్నిక వాతావరణం నెలకొన్న నేపథ్యంలో చిన్న పొరపాటు జరిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లావ్యాప్తంగా 176 పరీక్షా కేంద్రాల్లో జరగనున్న 10వ తరగతి పరీక్షలకు రెగ్యులర్, ప్రైవేట్, ఓఎస్ఎస్సి రెగ్యులర్, ఓఎస్ఎస్సి ప్రైవేట్, ఒకేషనల్ మొత్తం 34708 మంది విద్యార్థులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈ ఏడాది పదవ తరగతి రెగ్యులర్ విద్యార్థులు 28080, ప్రైవేట్ విద్యార్థులు 4666 మంది హాజరవుతున్నారన్నారు. 630 ప్రభుత్వ పాఠశాలలు నుంచి బాలురు 14059 మంది, బాలికలు 14021 మంది పరీక్షలకు హాజరు అవుతున్నారన్నారు. అలాగే 440 ప్రైవేట్ పాఠశాలలు నుంచి 2700 బాలురు, 1966 బాలికలు పరీక్షలకు హాజరు అవుతున్నారన్నారు.జిల్లా వ్యాప్తంగా 10 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కో ఆర్డినేషన్ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేసి 10వ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ విజయవంతం చేయాలనన్నారు. పరీక్ష సమయానికి నిర్ణీత సమయాన్ని కంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు చేరుకునేలా అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులందరూ ఎలాంటి టెన్షన్ లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ రెండు పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలన్నారు. మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో సమన్వయ కమిటీలను ఏర్పాటుచేసి అన్ని పరీక్షా కేంద్రాల్లో మౌలిక వసతులను తనిఖీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ శాఖ ద్వారా పరీక్ష కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లను చేయాలని, పరీక్షల సమయంలో 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఎక్కడా కూడా జిరాక్స్ కేంద్రాలు ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎటువంటి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో గుర్తింపు పొందిన అధికారులు, సిబ్బంది మాత్రమే ఉండాలన్నారు. ఇతర వ్యక్తులు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా పరీక్షా కేంద్రాలలో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లను సరఫరా చేయాలని, అలాగే ప్రథమ చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షల సమయంలో అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగునీరు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలోని ఆయా మున్సిపాలిటీల ద్వారా పరీక్షా కేంద్రాల వద్ద శానిటేషన్ పనులను చేయించాలని అన్నారు. ఆర్ టి సి వారు విద్యార్థులకు సౌకర్యవంతంగా పరీక్షలకు ఒక గంట ముందుగానే వెళ్ళే విధంగా వివిధ గ్రామాల నుంచి బస్సులను ఏర్పాటు చేయాలని అన్నారు. రవాణా శాఖ ద్వారా పరీక్షల ప్రశ్న పేపర్ల పంపిణీకి వాహనాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎస్ఎస్సి పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లను చేసి పరీక్షలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశం లో డీఈవో రామారావు, డిప్యూటీ డీఈవో లక్ష్మీ ప్రసన్న కుమారి, సర్వశిక్ష అభియాన్ కొ ఆర్డినేటర్ ఉషారాణి , చీఫ్ సూపరింటెండెంట్లు, ఎంఈఓ లు , హెడ్ మాస్టర్ లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి -అంకినపల్లి ఓబుల్ రెడ్డి

**వింజమూరు మేజర్ న్యూస్**వింజమూరు మండలం గుండె మడగల గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలలో శనివారం నాడు పాఠశాలలో సరస్వతి పూజ నిర్వహించారు.ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఎఫ్సీఐ మాజీ డైరెక్టర్ అంకినపల్లి ఓబుల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనీ వారి సొంత నిధులతో పాఠశాలల్లోని విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్లు ,పెన్నులు, స్కేలు ఇతర పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని గుండే మడగల ఉన్నత పాఠశాలకు ఉపాధ్యాయులు కృషితో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో ఫలితాలు సాధిస్తూ జిల్లా స్థాయిలో పాఠశాల పేరును నిలిపారన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి సరస్వతి పూజలో పాల్గొని పిల్లలకి ఆశీర్వచనాలు ఇచ్చారు. ఈ ఏడాది కూడా ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు శివకోట రెడ్డి, మూలి మాలాద్రి, కే రాము,



వెంగళరావు, సుబ్బారెడ్డి, ముంతా కోటేశ్వరరావు, ఓబులు, పద్మావతి, జయశ్రీ, భాగ్యలక్ష్మి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ ఆర్ అజరత్, సురేంద్రబాబు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి జయంతి వేడుకలు



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో ఆర్యవైశ్య సంఘం యూత్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జన్మదిన సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి అయినా మహాపురుషుడు ఆంధ్రులకు ప్రాంత భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు కారణభూతుడై మహాత్మా గాంధీ బోధించిన సత్యము, అహింస ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అన్నారు. చెన్నైలో పుట్టి పెరిగి నపొట్టి శ్రీరాములు రైల్వే ఉద్యోగం లో చేరి తరువాత గాంధీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుకు వెళ్లారన్నారు. గాంధీ స్ఫూర్తితో హరిజనులకు ఆలయ ప్రవేశం కల్పించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. అంతేకాకుండా పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరుగు లేదని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దూరు రాజగోపాల్ రెడ్డి బిజెపి మండల కన్వీనర్ దేగా మధు యాదవ్ ఆర్యవైశ్య సంఘ నాయకులు యువతపాల్గొన్నారు

# 20 వ డివిజన్ లో పట్టాలు పంపిణీ.

నెల్లూరు మేజర్ న్యూస్:నెల్లూరు లోని 20వ డివిజన్ లో 20/1 20/2 పరిధిలో రాష్ట్ర వై.ఎస్.ఆర్.సిపి సేవాదల్ కార్యదర్శి,శ్రీ ఇరుకళల పరమేశ్వరి దేవస్థానం ఛైర్మెన్ రావు శ్రీనివాసరావు ఆధ్వర్యంలోపట్టాలు పంపిణీ చేయడం జరిగింది. మా జగనన్న ప్రభుత్వం లో పేద,బడుగు,బలహీన వర్గాలకు సొంతింటి కల సాకారం చేస్తూ సొంతింటి స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించరన్నారు. ఇదివరకు పాలకులు ఎన్ని సార్లు మొరపెట్టుకున్న నాయకులు మమ్మల్ని పట్టించుకోలేదు అని ,జగనన్న వలన మాకు సొంతింటి కల నెరవేరింది అని ఆదాల ప్రభాకర్ రెడ్డి మాకు చాలా మేలు చేశారు అని,జగనన్న,ఆదాల చేసిన మేలు ని మేము ఎప్పటికి మరువం అని సంతోషం వ్యక్త పరచి జగనన్న కి ఆదాల ప్రభాకర్ రెడ్డి కి ధన్యవాదములతో కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చెవిరెడ్డి గోపాల్ రెడ్డి,పోలంరెడ్డి నాగేశ్వరరెడ్డి,సచివాలయ సిబ్బంది,వాలంటీర్స్, పాల్గొన్నారు.



## అమరజీవి కి ఘన నివాళులు- జిల్లా ఎస్పీ డా.కె. తిరుమలేశ్వర రెడ్డి.

**నెల్లూరు క్రైమ్ మేజర్ న్యూస్:** అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర రెడ్డి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ కె. తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు మాట్లాడే ప్రజలకు ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసిన మహోన్నత వ్యక్తి శ్రీ పొట్టి శ్రీరాములు ఆని అన్నారు.భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు. ఆంధ్రుల కొసం అహర్నిశలు శ్రమించి ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన చిరస్మరనీయులు.శ్రీ పొట్టిశ్రీరాములు త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో పదిలంగా ఉంటుంది.ప్రేమ, వినయం, సేవ, నిస్వార్ధత లు మూర్తీభవించిన స్వరూపమే పొట్టిశ్రీరాములు.అమరజీవి పొట్టి శ్రీరాములు గారి జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం.ఆంధ్రరాష్ట్రం కోసం తనను తాను బలిదానం చేసుకున్న గొప్ప త్యాగమూర్తి.ఇలాంటి దృడ సంకల్పం ఉన్న గొప్ప వ్యక్తి జన్మించిన స్థలంలో



మనందరం విధులు నిర్వహించడం సంతోషంగా ఉంది.. అదే స్ఫూర్తితో అందరం విధులు నిర్వహించాలి. శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించుకొని స్మరించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సి హెచ్.సౌజన్య, ఏ ఓ, యస్ బి, అర్ ఐ, ఇతర పోలీసు అధికారులు, డి పి ఒ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర భవిష్యత్తు కోసం బిజెపి, జనసేన ,టిడిపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించండి



**ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే సి -విజల్ సిటిజన్ యాప్ లో అప్లోడ్ చేయాలి.**

**టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఎల్లసిరి శ్రీనివాసులురెడ్డి ప్లాట్లు ఇస్తే పేరు మాత్రం కాకాణి ది పెట్టుకున్నారు**

**పట్టణంలోని కాకాణి రమణారెడ్డి కాలనీలో బాబు షూరిటీ - భవిష్యత్ గ్యారెంటీ లో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**

**పొదలకూరు మేజర్ న్యూస్..**సార్వత్రిక ఎన్నికల పోలింగ్ రోజైన మే 13వ తేదీన సర్వేపల్లి కి పట్టిన మంత్రి కాకాణి అనే గ్రహణం తొలగిపోతుందని మాజీ మంత్రి ,టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శనివారం సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తో కలిసి పట్టణంలోని రమణారెడ్డి కాలనీలో బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని బాబు సూపర్ -6 కరపత్రాలను ఇంటింటికీ పంచి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ మంత్రి కాకాణి దేశంలోనే కిరాతకమైన, అరాచక పాలనను సర్వేపల్లిలో కొనసాగించారన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం, యువత ఉద్యోగ ఉపాధి కల్పన కోసం బిజెపి, జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలన్నారు.వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం అయ్యిందని, పోలవరం, అమరావతి రాజధాని ,పరిశ్రమలు, పెట్టుబడులు లేకుండా పోయాయన్నారు. సర్వేపల్లి లో మంత్రి కాకాణి పుణ్యమా అని కృష్ణపట్నం పోర్టు లోని కంటైనర్ టెర్మినల్ చెన్నైకి తరలిపోయిందన్నారు. ఎన్నికల కోడ్ తో కాకాణి అహంకారానికి ,దుర్మార్గాలకు ఫుల్ స్టాప్ పడిందన్నారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే ఎల్లసి శ్రీనివాసన్ రెడ్డి ఈ కాలనీలోని వాసులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేస్తే కరెంటు, వాటర్ మరుగుదొడ్లు టిడిపి హయాంలో అభివృద్ధి చేస్తే పేరు మాత్రం మంత్రి కాకాణి వాళ్ళ తండ్రి పేరు పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు .ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పక్షపాతంగా వ్యవహరించే అధికారుల అరాచకాలను సి -విజిల్ సిటిజన్ యాప్ లో ద్వారా నేరుగా ఎలక్షన్ కమిషన్‌కు తెలియజేయాలని సూచించారు. వాలంటీర్లు వైసిపి నాయకులు చెప్పిన దుర్మార్గాలు చేయకుండా తటస్థంగా ఉండాలని ,తమ ప్రభుత్వం వచ్చాక వారికి మంచి భవిష్యత్తు ఉండేలా చూస్తామన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ప్రవర్తించవద్దన్నారు. కండలేరు లిఫ్ట్ కరెంటు బిల్లులను కట్టకుండా, పైన పంటలకు నీరు ఇవ్వకుండా , పొదలకూరు మండకంలోని మరుపూరు లోని తన బినామీలకు జామాయిల్ తోటలకు మంత్రి నీరు ఇస్తున్నారన్మారు. 12 ఎకరాల మొదటి పంటను బీడు పెట్టిన ఘనత కాకానికే దక్కుతుందన్నారు. 2014లో మంత్రి కాకాణి నకిలీ మద్యం కేసులో చంద్రబాబు కాళ్లు పట్టుకున్నారని గుర్తు చేశారు. మంత్రి కాకాణి రాజకీయాల్లో బచ్చా అని, స్థాయికి మించిన మాటలు , నీచమైన మాటలు మాట్లాడుతున్నాడని అతను తన ప్రత్యర్థిగా ఉండడం తమ కర్మ అని అన్నారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాష్ట్ర నాయకులు బొమ్మి. సురేంద్ర, మండల నాయకులు తలచీరు. మస్తాన్ బాబు, రామకృష్ణారెడ్డి, సురేష్ రెడ్డి, బొద్దులూరి మల్లికార్జున్ నాయుడు, రాపూరు బాబు, ఆదాల సుగుణమ్మ, బక్కయ్య నాయుడు పులిపాటి వెంకటరత్నం నాయుడు, కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి ,అక్కెం. సుధాకర్ రెడ్డి ,వెన్నపూస రాజశేఖర్ రెడ్డి , గాలి శ్రీనివాసులు, రోహిత్ ,వంశీ ,పచ్చిపాల భాస్కర్ ,చత్రపతి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు

## రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల నివాసంలో సంబరాలు

**భారీగా బాణసంచాలు పెల్చిన ఆదాల అభిమానులు**



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్.....**జై జగన్,జయహో ఆదాల, ఆదాల నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలతో హోరెత్తిన వైసీపీ అభ్యర్థి ఆదాల నివాసం నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థిగా ఆదాల ప్రభాకర్ రెడ్డిని పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో ఆదాల నివాసంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున బాణసంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. జై జగన్,జయహో ఆదాల, ఆదాల నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలతో రూరల్ వైసీపీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నివాసం హోరెత్తింది. ఇదుపులపాయలో నెల్లూరు రూరల్ అభ్యర్థిగా ఆదాల ప్రభాకర్ రెడ్డి పేరు ప్రకటించిన వెంటనే వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వైస్సార్సీపీ అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. రానున్న ఎన్నికల్లో నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని వైసీపీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడి రంగారెడ్డి, రాష్ట్ర వైసీపీ కార్యదర్శి వై వి రామిరెడ్డి, ఏపీ స్టేట్ ఎంఎస్ఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షులు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ ఏసునాయుడు, మండల జెసిఎస్ కన్వీనర్ మొయిళ్ళ సురేష్ రెడ్డి, క్లస్టర్స్ అధ్యక్షులు ముడియాల రామిరెడ్డి, టీవీఎస్ కమల్, జేసీయస్ కన్వీనర్ దారా వంశీ, నాయకులు మాదా బాబు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం



**వరికుంటపాడు మేజర్ న్యూస్...** వరికుంటపాడు గ్రామపంచాయతీ జంగం రెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే మెయిన్ రోడ్డుకు గ్రామ సర్పంచ్ కొండేపోగు దిలీప్ కుమార్ సి సి రోడ్డు కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కొండేపోగు దిలీప్ కుమార్ మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వరికుంటపాడు పంచాయతీ ఉన్న జంగం రెడ్డిపల్లి గ్రామానికి 10లక్షలతో సిమెంట్ రోడ్లు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోరాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనులు వేగాంతంగా జరుగుతున్నాయని అందులో భాగంగానే తమ పంచాయతీకి నిధులు మంజూరుఅయ్యాయని నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి చొరవ సహకారం మరువలేనిదని ఆయన అన్నారు. మళ్ళీ జగన్ మోహన్ రెడ్డి ని ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు

# పాత గుటికే ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి .



**కావలి మేజర్ న్యూస్:** కావలి మాజీ శాసనసభ్యులు ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి ఉండవల్లి లోని చంద్రబాబు నివాసములు నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. గతంలో ఒంటేరు వేణుగోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఎమ్మెల్యేగా కావలి పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేశారని చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందని, గతంలో నాకు రాజకీయ భవిష్యత్తును ఇచ్చింది కూడా తెలుగుదేశం పార్టీనే అని అన్నారు. ఆ పార్టీతోనే నేను కావలి నియోజకవర్గం లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు ఎన్నో నిధులు కావలి పట్టడానికి కేటాయించడం జరిగిందని, ఆ నిధులతోనే కావలి పట్టణ అని అభివృద్ధి చేశానని తెలిపారు. నేను తెలుగుదేశం పార్టీలో చేరడానికి ముఖ్య కారకులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని తెలిపారు. ఆయన కోసం కావలి ఉదయగిరి నియోజకవర్గం శక్తివంచన లేకుండా పని చేస్తానని తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర కూడా ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆయన సమక్షంలో మాజీ కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి.





**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో బుడగుంట కాలనీలో రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రతి గృహాన్ని దర్శిస్తున్న సందర్భంలో బుడగుంటకాలనీ వాసులు సుదీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యల ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆ సమస్యలకు ఈరోజు పరిష్కారం లభించింది. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను రామిరెడ్డి దృష్టిలో పెట్టుకొని స్పందించి నిధులు మంజూరు చేయించారు. శనివారం బుడగుంట ప్రాంతంలో మూడు సిమెంట్ రోడ్లు కల్వర్టర్లు ఎమ్మెల్యే ప్రారంభించారు. వీటి విలువ మొత్తం నాలుగు కోట్ల 80 లక్షల రూపాయలు వెచ్చించినట్లు ఎమ్మెల్యే ప్రతాప్ కుమార్ రెడ్డి తెలిపారు. అనంతరం అర్హులైన పేదలకు నివేశ స్థలాలు పట్టాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ వైయస్సార్ సిపి పట్టణ నాయకులకు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి లిడ్ క్యాబ్ డైరెక్టర్ పర్సుమల్యాద్రి స్థానిక నాయకులు జయరామిరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్ ,వెంకయ్య బుజ్జయ్య, మాధవరెడ్డి పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీయే పేదల జీవితాలలో వెలుగు నింపినది: కావ్య కృష్ణారెడ్డి.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణ తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ అభ్యర్థి రోజురోజుకు ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు శనివారం పర్యటనలో భాగంగా కావలి రూరల్ మండలం తాళ్లపాలెంలో తెలుగుదేశం పార్టీ నేతలు కలిసి విస్తృత పర్యటన చేశారు. తాళ్లపాలెం పంచాయతీలు రైతులు, రైతు కూలీలు గ్రామస్తులు మహిళలతో కలిసి కావ్య కృష్ణారెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడి సమస్యలను కావ్య కృష్ణారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ, సోమశిల ప్రాజెక్టు ఆధారిత సాగు జరిగేలా కావలి అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యేగా గెలిచినవెంటనే రోడ్లను పునర్ నిర్మిస్తానని, మరమతులకు చర్యలు అలాగే తాగునీరు, సాగునీరు,కి మండలంలో ఇబ్బందులు లేకుండా పంచాయతీలకు ఏకీకృతం ఏకీకృత ప్రాజెక్టు తీసుకువస్తానని అలాగే అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలు సంబంధిత పోస్టను గ్రామస్తుల కు అందిస్తూ సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటును నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని కావలి ఎమ్మెల్యేగా కావ్య కృష్ణారెడ్డి అయిన నన్ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏసీ నగర్ లో విజయసాయిరెడ్డి, ఖలీల్ అహ్మద్ తో కలిసి ఎన్నికల ప్రచారం



**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు ఏసీ నగర్ లో ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయి రెడ్డి , నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఖలీల్ అహ్మద్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ని.. 14 డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికి వెళ్లి ప్రజలకు పార్టీ కరపత్రాలను పంపిణీ చేసి.. ఎన్నికల్లో ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ప్రజలు వారికి అడుగడుగునా బ్రహ్మరథం పట్టి పూల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా విజయ సాయి రెడ్డి మాట్లాడుతూ సొంత జిల్లా నెల్లూరు నుంచి ఎంపీగా పోటీ చేస్తుండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.తాను రాజ్యసభ సభ్యులుగా రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం..పార్లమెంట్ లో ప్రస్తావించి.. ఎన్నో సమస్యల పరిష్కారానికి కృషి చేశానని తెలిపారు.తన స్వగ్రామం తాళ్లపూడిని అన్ని వసతులతో అభివృద్ధి చేశానని తెలిపారు.నెల్లూరు ఎంపీగా తనను, నెల్లూరు సిటీ నుంచి ఖలీల్ అహ్మద్ ను గెలిపిస్తే.. నెల్లూరు నగరాన్ని గ్రీన్ సిటీగా అభివృద్ధి చేస్తానని చెప్పారు.

జగన్మోహన్ రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని తెలిపారు . నగర ఇంచార్జ్ ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ విజయసాయి రెడ్డి రాకతో నెల్లూరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో నూతన ఉత్సాహం వచ్చిందని అన్నారు. ఒక సామాన్యుడికి సీఎం జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఇది సామాన్యుల ప్రభుత్వం అని మరోసారి చాటారని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రీకాంత్ రెడ్డి, నేతాజీ సుబ్బారెడ్డి, రామకృష్ణ, సుజాత, జంగం కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, వైసిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆగిన అన్న క్యాంటీన్



**రాపూరు మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న, అన్న క్యాంటీన్ రాపూరు లో వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 240 రోజులు అన్న క్యాంటీన్ ద్వారా రోజుకు అయిదు రూపాయలకే పేదలకు అన్నం పెట్టడం జరిగింది ప్రస్తుతం ఎన్నికల కోడ్ సందర్భంగా ప్రస్తుతం ఆపేస్తున్నామని ఎన్నికల తధానంతరం చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే శాశ్వత అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని రాపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దందువోలు వెంకటేశ్వర్లు రెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వలస రాఘవరెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు పచ్చి గళ్ళ రత్నయ్య రాపూరు మండల కార్యదర్శి తూమాటి పెంచలయ్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## వాసవి వనిత లెజెండ్స్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో వాసవి వనిత లెజెండ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఆరాధ్యం అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా జన్మించడం రాష్ట్రానికే కాదు దేశానికే గర్వకారణం అని వారు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఆ మహనీయుని ఆశయాలను కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి వనిత లెజెండ్స్ జోన్ చైర్మన్ అనుమాల శెట్టి కామాక్షి ముఖ్య అతిథిగా ఈ హేమలత ఆధ్వర్యంలో పాన్ బ్రోకర్స్ షాపు వద్ద ఈ సందర్భంగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం మరియు గోపూజ కార్యక్రమం నిర్వహించారు. వాసవి వనిత లెజెండ్ సభ్యులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని దివ్యంగా జరిపించినందుకు ఈ హేమలత, సెక్రటరీ మట్ట రజినిలు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేదురు మల్లికి టికెట్ ఖరారు సంబరాల్లో వైసిపి



**రాపూరు మేజర్న్యూస్:–** వెంకటగిరి నియోజకవర్గం వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి పేరు ఖరారు కావడంతో రాపూరు మండల వైఎస్సార్ సీపీ నాయకు లు రాపూరు పట్టణంలో బాణ సంచి పేల్చి స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. జై జగన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సంబరాల్లో జె సి ఎస్ ఇన్చార్జి దందోల్ నారాయణరెడ్డి, తిరుపతి జిల్లా పార్లమెంట్ వైఎస్ఆర్సిపి మైనారిటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ ఖాదర్బాషా, మండల వైఎస్సార్ సీపీ నాయకులు బొడ్డు మధుసూదన్ రెడ్డి, తెగ చర్ల ఎంపీటీసీ ఈగ బుచ్చిరెడ్డి, మాదమాల పిచ్చిరెడ్డి, వేటూరి బ్రదర్స్ మురళి రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, షాదీ మందిర్ చైర్మన్ గౌస్ పీర్, దాసరి రమణయ్య, రేవూరి వరబాబు, యువ నాయకులు బొడ్డు అవినాష్ రెడ్డి, గోమసాని శ్రీను, మనోజ్ రెడ్డి, నాయకులు యువత కార్యకర్తలు సంబరాల్లో పాల్గొన్నారు